జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

## నిజామాబాద్

ఆదివారం 19 మే 2024 పేజీలు 8



## తెలంగాణ ప్రజలపై టాక్స్‌తో పాటు టాక్స్

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

4 లో..

పార్లమెంట్ ఎన్నికలు పూర్తయి ఫలితాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉండగా రాజకీయపక్షాలన్నీ స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టిసారిస్తున్నాయి. ఈ సంవత్సరం ముగిసేలోగా గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తవుతా యని భావిస్తున్నారు.

- సన్నద్ధమవుతున్న పార్టీలు
- ఇప్పటికే కార్యాచరణలో బీజేపీ, బీఆర్ఎస్
- కౌంటర్ ప్రారంభించిన అధికార కాంగ్రెస్






4 లో..

# ఇక 'స్థానిక' పోరు

# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు పక్కాగా ఏర్పాట్లు చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి



4 లో..

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 18:**
తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) ద్వారా జూన్ 9వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని టీ ఎస్ పీ ఎస్ సీ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి సూచించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో ఆయన శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్ల గురించి, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనల గురించి చైర్మన్ తెలియజేశారు. జూన్ 9వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మధ్యాన్నం 1.00 గంట వరకు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. అయితే, ప్రిలిమ్స్ పరీక్షకు బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి రెండు గంటల ముందే కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. ఉదయం 10.00 గంటల వరకే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ంచడం జరుగుతుందని, అనంతరం గేట్లు మూసివేయాలని స్పష్టం చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ పద్మావతి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవ వేడుకలు



**రుద్రూర్, మే 18 (ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండలంలోని అక్బర్ నగర్ గ్రామంలో గల శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవ వేడుకలను చేపట్టారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అక్బర్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ తీగుళ్ల గంగామణి వరప్రసాద్, ఆలయ కమిటీ నిర్వాహకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు



**రెంజల్ ప్రజా జ్యోతి మే 18 :** రేంజర్ మండలంలోని 17 పాఠశాలలకు ఆదర్శ పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. శనివారం రెంజల్ మండలంలోని కూనేపల్లి, దండిగుట్ట, వీరన్న గుట్ట, రెంజల్, కళ్యాపూర్, తో పాటు ఇతర గ్రామాలలోని పాఠశాలను డిపిఓఆర్ రాజయ్య తో కలిసి పాఠశాలను సందర్శించినట్లు ఎంపీడీవో తెలిపారు. మండలంలోని 17 పాఠశాలకు 74 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి అన్నారు. పాఠశాలలో ముఖ్యంగా కరెంటు, త్రాగునీటి, మరుగుదొడ్లు, సిమెంట్ వర్క్ ఉంటే వాటిని చేయించాలని పాఠశాలలు ప్రారంభం కావడంతో ముందస్తుగా సదుపాయాలను ఏర్పాటు ఏర్పాటు కొరకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. వీరి వెంట మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ఎంపీవో గౌసుద్దీన్, ఏపీఎం చిన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు రాజేందర్ రావు, శ్రీకాంత్, నవీన్, ఐకెపి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రెంజల్ ఇంచార్జ్ తహసిల్దారుగా శ్రవణ్ కుమార్



**రెంజల్ ప్రజా జ్యోతి మే 18 :** రెంజల్ మండల ఇంచార్జ్ తహసీల్దారుగా శ్రావణ్ కుమార్ బాధ్యతలను శనివారం స్వీకరించారు. మండల తాహసిల్దార్ కార్యాలయంలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఇన్చార్జిగా బాధ్యతలను స్వీకరించినట్లు ఎమ్మార్వో తెలిపారు. ఎన్నికల సమయంలో విధులు నిర్వహించినటువంటి తహసిల్దార్ కొన్ని కారణాలవల్ల సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఇంచార్జ్ తహసిల్దారుగా బాధ్యతలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. బోధన్ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహించడం జరిగిందని, అక్కడి నుండి బదిలీపై ఇన్చార్జ్ తాసిల్దారుగా రెంజల్ కొనసాగడం జరుగుతుందని ఎమ్మార్వో పేర్కొన్నారు.

# ఎంసెట్ లో 114 ర్యాంకు సాధించిన పెర్కిట్ విద్యార్థి దువ్వూరి జ్యోతి సమన్విత్



**ఆర్మూర్(ప్రజాజ్యోతి ఆర్.సి) మే18:** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ గ్రామానికి చెందిన దువ్వూరి జ్యోతి సమన్విత్ ఎంసెట్లో 114 ర్యాంకు సాధించాడు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం నాడు విడుదల చేసిన ఎంసెట్ ఫలితాల్లో ర్యాంకు సాధించినట్లు విద్యార్థి తల్లిదండ్రులు దువ్వూరి లక్ష్మీ రాజ్యం మహేందర్ లు తెలిపారు. దువ్వూరి జ్యోతి సమన్విత్ ప్రాథమిక విద్యాభ్యాసం పెర్కిట్లోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో జరిగింది. సెకండరీ పాఠశాల విద్యాభ్యాసం కృష్ణాజిల్లా గుడివాడ విశ్వభారతిలో చేశాడు. సమన్విత్ కు పదవ తరగతిలో 583 మార్కులు రాగా, హైదరాబాద్ లోని నారాయణ కళాశాలలో చదివిన ఇంటర్ లో 985 మార్కులు సాధించాడు. జేఈఈ మెన్స్ లో 112వ ర్యాంకు సాధించగా, ఇప్పుడు జరిగిన ఎంసెట్ పరీక్షల్లో రాష్ట్ర వ్యాప్తంగా 114 ర్యాంకు సాధించినట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. విద్యార్థి తండ్రి మహేందర్ ప్రస్తుతం తొర్లికొండ లో ప్రభుత్వ టీచర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఎంసెట్ లో 114 ర్యాంకు సాధించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారిని కలసిన రెడ్డి ఐక్య వేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి,



**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి మే 18:** అధికారంలోకి వచ్చిన వెంటనే గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు పేద రెడ్డి సామాజిక వర్గం కోసం రెడ్డి కార్పొరేషన్ ప్రకటించడం జరిగింది. కార్పొరేషన్ యొక్క విధివిధానాలు, పాలకవర్గం మరియు అధికారికంగా జీవో విడుదల చేయాలని ఈరోజు జరిగే క్యాబినెట్ సమావేశంలో చర్చించాలని ప్రభుత్వ సలహాదారులు పెద్దలు వేం నరేందర్ రెడ్డి గారికి కలసి విజ్ఞప్తి చేసినట్లు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ క్యాతం శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు

## తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి .సిపిఎం డిమాండ్




**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి మే 18:** కురిసిన కాల వర్షాలకు వరి పంట ధాన్యం తడిసిపోయి మొలకలు ఎత్తటంతో రైతంగం తీవ్ర నష్టపోతున్నారు అని వారిని ఆదుకోవటానికి వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు అన్నారు. ఈరోజు జరిగిన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఇంటికి వచ్చింది నష్టపోవటంతో రైతంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని ఆయన అన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను నష్టాన్ని అంచనా వేయటానికి ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన అధికారులను పంపి సర్వే చేసి నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం తార్చారం చేస్తే రైతంగం తీవ్ర నష్టపోతారని ఆయన అన్నారు . ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు మరియు నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైనల్లో గెలుపొందిన అంతర్జాతీయ బాక్సింగ్ క్రీడాకారిణి నికత్ జరీన్



**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి మే 18:** మధ్యాహ్నం ఎలార్డ లో జరుగుతున్నా మహిళల అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్లో ఫైనల్ మ్యాచ్లో నికత్ జారిన ఛాంపియన్గా నిలిచింది. ఫైనల్ మ్యాచ్లో కజకిస్తాన్ కు చెందిన జహరియా ఒరేక్బాయాయా పై 5-0 స్కోర్ తో సునాయాసంగా విజయం సాధించి ఛాంపియన్గా నిలిచింది. జిల్లాకు చెందిన క్రీడాకారిణి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి, బొబ్బిలి నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా ఒలంపిక్ సంఘ చైర్మన్ అంద్యాల లింగన్న,జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు భక్తవత్సలం, ప్రవీణ్ రెడ్డి, బాజిరెడ్డి జగన్, గాదర్ సంజీవరెడ్డి, కోశాధికారి భూమా రెడ్డి, సంయుక్త కార్యదరషులు రాజా గౌడ్ ఓమర్, విజయ కాంత్రావు, పలు క్రీడా సంఘాల బాధ్యులు మరియు క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు.

## శ్రీ చౌడేశ్వరి ఆలయంలో వైశాఖ మాస పూజలు ప్రారంభం



**రుద్రూర్, మే 18 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలో గల శ్రీ రామలింగ చౌడేశ్వరి మాత ఆలయంలో శుక్రవారం నుండి వైశాఖమాస పూజలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ చౌడేశ్వరి మాతకు దేవాంగ కులస్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రతి రోజు రాత్రి 7:30 గంటలకు ఆలయంలో హారతి, తీర్థ ప్రసాదాలు వితరణ కార్యక్రమం ఉంటుందని దేవాంగ కులస్తులు పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో దేవాంగ కులస్తులు, భక్తులు, చిన్నారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు



**సిరికొండ, మే 18 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్:** మండలంలోని తాళ్లరామడుగు రామాలయంలో శనివారం ఆర్యవైశ్య కులస్తుల ఆరాధ్యదైవం వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రామాలయం ఆలయ ధర్మకర్త,శాశ్వత చెర్మెన్ బచ్చు పురుషోత్తం గుప్త మాట్లాడుతూ.... వైశ్యులకు ఆరాధ్యదైవం వాసవిమాత అని,ఆమె ఆర్యవైశ్య లను ఆయురారోగ్యాలతో వర్ధిల్లే విధంగా దీవించాలని వేడుకున్నారు.ప్రతి సంవత్సరం ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు వీరమల్లు విమురళి, సలహాదారులు రాజు సేటు, వి. శ్రీనివాస్, బచ్చు మారుతి, శంకరయ్య, ప్రణీత్,ఎం. శంకర్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో కుటుంబ సమేతంగా పాల్గొన్న -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే, 18:** : శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి జన్మదినం పురస్కరించుకొని ఆర్యవైశ్య పట్టణ సంఘంలో వాసవి కన్యాకాపరమేశ్వరి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వశించిన నామకరణ డోలారోహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా గారు కుటుంబ సమేతంగా పాల్గొనడం జరిగింది , మొదట అమ్మవారి ప్రతేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, అమ్మవారికి నామకరణ, డోలారోహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథి అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్ పాల్ గారు మాట్లాడుతు ఆర్యవైశ్య ల ఆరాధ్య దైవం కన్యాకాపరమేశ్వరి అమ్మవారి జన్మదినాన్ని ప్రపంచంలో ఎక్కడెక్కడ ఉన్న ఆర్యవైశ్య సోదరులందరు ఘనంగా జరుపుకోవాలని, అమ్మ ఆశీర్వాదం ఉంటే అన్ని ఉన్నట్టే అని, అమ్మ ఆశీర్వాదంతో రామరాజ్య స్థాపన కూడా జరుగుతుందని,అమ్మవారి ఆశీర్వాదం దేశ ప్రజలందరిపై ఉండాలని,ముఖ్యంగా సకాలంలో రైతులకు వర్షాలు పడి పంటలు బాగా పండాలని, రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని అన్నారు, అమ్మవారి ఆశీర్వాదంతో గెలిచిన తను ఎల్లప్పుడూ ఇందూర్ ప్రజలకు అండగా ఉంటానని, నిరు పేద ఆర్యవైశ్య లకు తన ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలు అందిస్తానని అన్నారు, అనంతరం ఆర్యవైశ్య లలో నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు నెలవారీ పెన్షన్ కింద దాదాపు 55 మందికి తన ట్రస్ట్ ద్వారా నెలకు 200 రూపాయలు ఇస్తానని హామీ ఇస్తూ మొదటి నెలగా లబ్దిదారులకు పెన్షన్ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ధన్ పాల్ కుటుంబాన్ని వాసవి దేవాలయ కమిటీవారు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రంలోదొంతుల కాశీ విశ్వనాథం గుప్త,కొండ నరేంధర్ గుప్త, పెండ్యాల శ్రీనివాస్ గుప్త, పాల్తి రవి కుమార్ గుప్త,గాలి శ్రీనివాస్ గుప్త, కొండ వీరశేఖర్ గుప్త, ఆగమయ్య, ఎంసాని రవి, గజవాడ శ్రీనివాస్, ఇల్లెందుల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించక పోవడంతో ప్రాణాలు పోగొట్టుకుంటున్న యువకులు



**(ప్రజాజ్యోతి, నందిపేట్/నిజామాబాద్.):** రోడ్డు ప్రమాదంలో చనిపోతున్న ప్రజలలో ఎక్కువ మరణాలు హెల్మెట్ ను నిర్లక్ష్యం చెయడం వలనే జరుగుతున్నాయని అధికారిక ఘనంఖలు చెపుతున్నాయి. అనాదికారిక లెక్కల ప్రకారం రోజు ఎదో ఓ చోటు హెల్మెట్ పెట్టుకోకపోవడంతో టూ వీలర్ వాహనదారులు చనిపోతు న్నట్లు సమాచారం. .హెల్మెట్ అత్యవసర వస్తువు .ద్విచక్ర వాహనదారుడికి హెల్మెట్ అనేది ఎంతో అత్యవసర వస్తువు. హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపిన ప్రయాణం ప్రాణాంతకంగా మారుతున్నది. జిల్లా వ్యాప్తంగా ద్విచక్రవాహనదారులు హెల్మెట్ వాడక పోవడంతో వివిధ రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడ్డారు. ట్రాఫిక్ ఉల్లంఘన కేసులలో హెల్మెట్ లేని వాహనదారులపై విధించిన ఫైన్ లే అధికంగా వుంటున్నాయి. వాల్మెట్ ధరించకపోవడం తొ లి(1)నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల మండల కేంద్రానికి చెందిన అహ్మద్ అనే యువకుడు బైక్ పై నుండి జారీ పడడంతొ తల పగిలి చెవి విరిగి కోమాలోకి వెళ్ళాడు, చికిత్స పొందుతూ మృతి చెందాడు, “అతను హెల్మెట్ వాడి ఉంటే బ్రతికేవాడని” అందరు హేల్మెట్ ధరించాలని అతని సోదరుడు మున్నా స్నేక్ రెస్క్యుయర్ యుట్యూబ్ ఛానల్ ద్వార యువకులను కోరుతున్నాడు.(2) నవీపేట్ మండలం జన్నపల్లి క్రాసింగ్ వద్ద గతవారం ఓ అంబులెన్స్ డ్రైవర్ బైక్ పై వెళ్తుండగా కల్వర్టు ను డికొని క్రింద పడడం వలన తలకు బలమైన గాయం తగిలి తీవ్ర రక్తస్రవం జరిగింది. హాస్పిటల్ కు వెళ్లేలోపు చనిపోయాడు, శరీరం పై ఎక్కడ గాయం కాలేదు కాని తల పగలడం తొ చనిపోయాడు, హెల్మెట్ ధరించి ఉంటే బ్రతికి బట్ట కట్టేవాడు.హెల్మెట్ వాడకంతొ బ్రతికిన యువకుడు పట్టణంలోపల వాహనం నడిపినప్పుడు లోకల్ ప్రయాణం కదా అనే నిర్లక్ష్యంతొ యువకులు హెల్మెట్ వాడరు కానీ అదే నిర్లక్ష్యం ప్రాణం తీసేస్తాది. అయితే జిల్లా కేంద్రంలోని ఓ యువకుడు హెల్మెట్ వాడడం వలన ప్రాణాలతో బయటపడ్డడు. బైక్ ద్వార రోడ్డు క్రాస్ చేస్తున్నప్పుడు అటువైపు నుండి వస్తున్నా ద్విచక్ర వాహన దారుడు ఇతని బైక్ ను డి కొట్టడం తొ బైక్ నుండి క్రింద పడ్డాడు కాలికి బలమైన గాయం తగిలింది కానీ హెల్మెట్ ధరించి ఉండడం వలన తలకు ఏలాంటి గాయం కాలేదు , హెల్మెట్ ధరించి ఉండకపోతే కచ్చితంగా తల పగిలేది అని యువకుడు అన్నాడు. హెల్మెట్ తన ప్రాణం కాపాడింది అని అందరు హెల్మెట్ వాడాలని “ప్రజాజ్యోతి” తొ యువకుడు తెలిపాడు.తలకు రక్షణ కవచం అయినా హెల్మెట్ ను తప్పక వాడాలి..... ఎస్ ఐ రాహుల్, నందిపేట్ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి , ప్రాణం చాల విలువైనది కాబట్టి జాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాలు కాపాడుకోవాలి. అదేవిధంగా ప్రమాదాలు నివారించడానికి అందరూ నిదానంగా వెళ్ళాలి. సెల్ ఫోన్ లో మాట్లాడుతు డ్రైవింగ్ చేయకూడదు, తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. 5 వేళ విలువ అయినా సెల్ ఫోన్ కు కవర్ వేస్తాము కానీ “పోయితే తిరిగిరాని ప్రాణం కాపాడు కోవడానికి” తల కవర్ అయినా హెల్మెట్ విషయం లో నిర్లక్ష్యం చేస్తాము, ఇది మంచి పద్ధతి కాదు.ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడలి.మనం బయటికి వెళ్తే మన రాక కొరకు కుటుంభం సభ్యులు ఎదురుచూస్తారని ప్రతి ఒక్క వాహనదారుడు జ్ఞాపకం పెట్టుకొని హెల్మెట్ ధరించి నెమ్మదిగా బైక్ నడపాలి నందిపేట ఎస్ ఐ రాహుల్.

# ఇండియా కూటమి వర్షా మేడంకే తెలుగు ముంబైకర్ల అండ




**ఇనిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 18:**సోమవారం ముంబై మహానగరంలో లోకసభ ఎన్నికలు జరగనున్నాయి. నగరంలో ఇంచుమించు ఇరవై లక్షల తెలుగు వలసజీవులు ఉంటారనేది తెల్సిందే. ఐతే పూర్వం నుంచే తెలుగువారు “చేతు గుర్తు”కు ఓటు వేసే రాజకీయ జనంగా గుర్తింపు ఉంది. ఉత్తర మధ్య ముంబై అంటేనే “మినీ ముంబై” గా పేరుగాంచిన నియోజకవర్గం. ఐతే ఇక్కడి నుంచి ప్రొఫెసర్ వర్షా గైక్వాడ్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. వీరికి 20ఏండ్ల రాజకీయ అనుభవం ఉంది. వీరి భర్త మన తెలుగువారై ఉండడం మరో విశేషం. తెలుగువారు ఆమె పట్ల తమ సొంత అడబిడ్డ అభ్యర్థిగా ఫీల్ అవుతుంటారు. వర్షా మేడంను గెల్పించడానికి ప్రఖ్యాత తెలుగు నాయకులు జాషువా బర్నబాస్ ఆయన టీం రాత్రింబవళ్ళు ప్రజల్లో ప్రచారం చేస్తున్నారు. వీరికి తోడుగా మరో ఫేమస్ తెలుగు కార్మిక నేత రమేష్ చౌవల్ అదే తీరులో పని చేస్తున్నారు. గత అనేక రోజుల నుంచి వీరిద్దరు కల్సి “చేతుగుర్తు” గెలవడానికి చౌక్ సభలు, ఇంటింటికి కరపత్రాలతో క్యాపేన్ చేస్తున్నారు. ఇంచుమించు అన్ని తెలుగు చర్చిలోకి వెళ్ళడం. సౌత్ భాష మాట్లాడే ప్రతి వ్యక్తితో “రాజకీయ మొహబ్బత్ భాష” మాట్లాడం. దీనితోసహా ఇండియా కూటమి మేనిఫెస్టోను జనానికి చక్కగా వివరిస్తున్నారు. జన స్పందన పూర్తిగా తమవైపే ఉన్నట్లు, వార్షా మేడం తప్పకుండా విజయం సాధిస్తుందని రమేష్, జాషువా దృఢ సంకల్పంతో ప్రెస్ కు తెలియజేశారు.

# హెడ్మాస్టర్ పదవీ విరమణకు శుభాకాంక్షలు




**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 18:** ముంబై చింఛ్పోకలి ప్రాంతంలోగల ఓ మరాఠీ పాఠశాల “రాజశ్రీ షాహు మహారాజ్ మరాఠీ మాధ్యమిక విద్యాలయం” కి చెందిన హెడ్మాస్టర్ రూప్ సింగ్ సదా తొకే గారి పదవీ విరమణ కార్యక్రమం అదే పాఠశాల ప్రణంగంలో ఘనంగా జరగింది. వీరు జిల్లా నాసిక్ తాలూకా నంద్గావ్ బొరలే గ్రామ వాస్తవ్యులు. ముంబై మహానగరానికి వచ్చి 1990లో షాహు విద్యాలయంలో ఉపాధ్యాయునిగా జాయిన్ అయ్యారు. అనంతరం అంచలంచెలుగా ప్రిన్సిపాల్ గా ఎదిగిన ఘనత ఉంది. వీరు హిందీభాష పండితులు పైగా సమాజశాస్త్రం అనే రెండు విషయాల్ని విద్యార్థులకు బోధించేవారు. వీరు ఉపాధ్యయ బృందం తోపాటు సిపాయి శ్రేణులతో మానవత్వంతో మేదిలేవారని తోటి టీచర్లు కొనియాడారు. ఈ ఉత్సవానికి ప్రముఖ అతిథిగా విచ్చేసిన సీనియర్ టీచర్ మూల్ నివాసి మాలజీ మాట్లాడుతూ రాష్ట్రంలో మరాఠీ భాష స్కూల్ లు అంతరిస్తున్న సమయాన మన మాతృ మరాఠీ భాష అస్తిత్వం గౌరవాన్ని కాపడినందుకు తొకె సారును మనసారా కొనియాడారు. విరమణ అనంతరం సమాజం దేశసేవకు సమయం ఇవ్వగలరని ఆశాభావం వ్యక్తపర్చారు. ఇందులో వారి సతీమణి పూజ తొకె, మాజీ హెడ్ మాస్టర్ ఎస్.జీ చోడన్కర్, సీనియర్ టీచర్ సునీల్ సావంత్, గణేష్ ఠాకూర్ లతో పాటు స్థానిక జర్నలిస్ట్ గన్నారపు శంకర్ తదితర్లు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. చివర్లో విచ్చేసిన వారందరికీ భోజన విందును ఏర్పాటు చేశారు.

# తెలంగాణ ప్రజల పై టాక్స్ తో పాటు టాక్స్ -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 18:** బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా గారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్ష పార్టీ అని చెప్పుకుంటు రైతులను మోసం చేస్తుందని, కాంగ్రెస్ అంటేనే రైతు బక్ష పార్టీ అని ఏద్దేవా చేసారు, రాష్ట్రంలో ఇప్పటికే %==% అంటే రాహుల్, రేవంత్ టాక్స్ నడుస్తుంటే ఇప్పుడు కొత్తగా ఉత్తమ్ టాక్స్ కూడా పెట్టారని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు 43 రూపాయలకు బియ్యం అందించాలని చూస్తుంటే రాష్ట్రం 57 రూపాయలకు టెండర్లకు ఆహ్వానిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైస్ మిల్లార్లతో చీకటి ఒప్పందం చేసుకొని రైతులను నష్టపెడుతుందని,రాష్ట్ర సివిల్ సప్లై అధికారులు పూర్తిగా అవినీతిలో కురుకుపోయారని అన్నారు,ఆరు గ్యారంటీలో ఒకటైన పంటకు 500 బోనస్ ఇస్తానని ఇప్పుడు సన్నవడ్లకే అనడం కాంగ్రెస్ మాటల గారడీకి నిదర్శనం అని, వేసవిలో పండించిన పంటకు 500 తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు,రైతు పండించిన పంట నష్టానికి కేంద్రం పసల్ భీమా యోజన తీసుకొస్తే గత ప్రభుత్వం, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేయకుండా ఉండటంలో అంతర్యం ఏంటి అని ప్రశ్నించారు, రైతు పెట్టుబడికి భరోసాగా తీసుకొచ్చిన పసల్ భీమా యోజన వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు,నిజామాబాదు మున్సిపల్ పరిధిలో డ్రైనేజ్ అస్తవ్యస్తంగా ఉందని మొన్న కురిసిన మోస్తారు వర్షానికే ప్రజలు ఇబ్బంది పడ్డారని కమీషనర్ %ఴ% మున్సిపల్ అధికారులను గత కొద్ది రోజుల నుండి వారికీ విజ్ఞప్తి చేస్తున్న ఇంకా డ్రైనేజ్ విషయంలో మార్పు లేదని రాబోయేది వర్షాకాలం అని అధికారులు ఇప్పటికైనా నగరంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజ్ పై దృష్టి పెట్టాలని ఆదేశించారు, ఎన్నికల కోడ్ తరువాత శాఖల వారిగా సమీక్షా జరిపి అవినీతి ప్రక్షాళన తప్పకుండ జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలోబీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీ న్యాలం రాజు, బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు భారత్ భూషణ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్స్ బైకన్ సుధా మధు, ఆకుల శ్రీనివాస్, ఇప్పకాయల కిషోర్, వెల్డింగ్ నారాయణ, ప్రభాకర్,బీజేపీ నాయకులు మఠం పవన్,శిలా శ్రీనివాస్, పవన్ ముందడ, కార్తీక్, కస్తూరి కృష్ణ,భూమేష్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు పక్కాగా ఏర్పాట్లు చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 18:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) ద్వారా జూన్ 9వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని టీ ఎస్ పీ ఎస్ సీ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి సూచించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో ఆయన శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్ల గురించి, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనల గురించి చైర్మన్ తెలియజేశారు. జూన్ 9వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. అయితే, ప్రిలిమ్స్ పరీక్షకు బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి రెండు గంటల ముందే కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. ఉదయం 10.00 గంటల వరకే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఒచడం జరుగుతుందని, అనంతరం గేట్లు మూసివేయాలని స్పష్టం చేశారు. ఈసారి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఇన్విజిలేటర్లతో పాటు బయో మెట్రిక్ కాప్చర్ కోసం 160 మంది అభ్యర్థులకు ఒకరు చొప్పున ప్రత్యేకంగా అదనపు ఇన్విజిలేటర్ లను సైతం నియమించాలని సూచించారు. బయోమెట్రిక్ వేలిముద్రల సేకరణ ప్రక్రియ కోసం పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు నోడల్ పోలీస్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. సెల్ ఫోన్, క్యాలిక్యులేటర్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, ఎగ్జామ్ ప్యాడ్ కు అనుమతి ఉండదని, అభ్యర్థులు వాటిని వెంట తెచ్చుకోకూడదని, వీలైనంత వరకు చెప్పులు ధరించి రావాలని హితవు పలికారు. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలన్నారు. దివ్యంగులైన అభ్యర్థులు తమకు బదులుగా ఇతరులచే పరీక్ష రాసేందుకు అనుమతి కోరిన చోట, అలాంటివారు ఇంటర్మీడియట్ కంటే తక్కువ విద్యార్హత కలిగిన వారితోనే పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందని, తమవెంట వైకల్యం ధృవీకరించే సర్టిఫికెట్ తేవాలని చైర్మన్ స్పష్టం చేశారు. హాల్ టికెట్ లో పొందుపర్చబడిన పరీక్షా కేంద్రాన్ని అభ్యర్థులు ముందుగానే వెళ్లి పరిశీలించుకుంటే పరీక్ష రోజున గందరగోళానికి గురయ్యే పరిస్థితి ఉండదని హితవు పలికారు. అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు వివిధ ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులంతా ఉదయం 9.00 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పరీక్షా కేంద్రంలోనూ డ్యూయల్ డెస్క్ బెంచీలు, పరీక్షా గదుల్లో తగినంత వెలుతురు, సరిపడా లైటింగ్, తాగునీరు, టాయిలెట్ ఇత్యాది వసతులు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచేలా చర్యలు చేపట్టాలని, అన్ని కేంద్రాల వద్ద మహిళా పోలీసు సిబ్బందిని సైతం నియమి ఒచాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు, అబ్జర్వర్లు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితరులకు పరీక్షల నిర్వహణ తీరు, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు వీలుగా శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాలలోనూ సీ.సీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయని, ఈ మేరకు టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అభ్యర్థులు నిబంధనలను తు.చ తప్పకుండా పాటించేలా చూడాలని సూచించారు. ప్రశ్న పత్రాలు, ఇతర పరీక్షా సామాగ్రిని పోలీసు బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్ నుండి ఎగ్జామినేషన్ సెంటర్స్ కు తరలించాలన్నారు. పరీక్షా కేంద్రం లోనికి ఇతరులు ఎవరిని అనుమతించకూడదని, పరీక్షా సమయం ప్రారంభం నుండి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్లకూడదని చైర్మన్ స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లు, ఆరోపణలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహిం చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీ.సీలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ప్రాంతీయ సమన్వయకర్త రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇక 'స్థానిక' పోరు

**- సన్నద్ధమవుతున్న పార్టీలు**

**- ఇప్పటికే కార్యాచరణలో బీజేపీ, బీఆర్ఎస్**

**- కౌంటర్ ప్రారంభించిన అధికార కాంగ్రెస్**

**నిజామాబాద్ :** పార్లమెంట్ ఎన్నికలు పూర్తయి ఫలితాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉండగా రాజకీయపక్షాలన్నీ స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టిసారిస్తున్నాయి. ఈ సంవత్సరం ముగిసేలోగా గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తవుతా యని భావిస్తున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు, అక్టోబర్ నుంచి డిసెంబర్‌లోగా మండల, జిల్లా ప్రాదేశిక ఎన్నికలు, మండల పరిషత్, జిల్లా పరిషత్‌ల కార్యవర్గాల ఎన్నికలు పూర్తవుతాయని భావిస్తున్నారు. దీంతో రాజకీయపక్షాలు పార్లమెంట్ ఎన్నికల వేడి ఆరిపోక ముందే ఎన్నికల వాతావరణాన్ని కొనసాగించే ప్రయత్నాలు చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల వరకు ఈ రాజకీయవాతావరణాన్ని కొనసాగించేందుకు వీలుగా ప్రజాసమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా గ్రామాల్లో పట్టుసాధించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. అందుకు ప్రత్యేక కార్యా చరణ రూపొందించుకుంటూ ఏయే అంశాలను తీసుకొని ప్రజల్లోకి వెళ్లాలని అంతర్గతంగా సమావేశాలు నిర్వహించు కుంటున్నట్లు సమాచారం.

**రైతుల సమస్యలపై దృష్టి**

రైతాంగ సమస్యలపై నియోజకవర్గ ఇంచార్జీలు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఈనెల 16న బీఆర్ఎస్ పార్టీ నిరసన ధర్నాలను నిర్వహించింది. భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకోవడానికి ఆ పార్టీ త్వరలోనే సమావేశం కానున్నట్లు తెలిసింది. భారతీయ జనతా పార్టీ ఇప్పటికే ఒక ఆందోళన కార్యక్రమానికి పిలుపు నిచ్చింది. ఈ నెల 18, 19తేదీల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకునే కార్యక్రమాన్ని చేపట్టింది. 20న తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయాల్లో వినతిపత్రాలను ఇవ్వాలని, 21న అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన దీక్షలు చేపట్టాలని పార్టీ పిలుపునిచ్చింది. బీఆర్ఎస్ పార్టీ ధాన్యం కొనుగోలుపై దృష్టిసారించి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది. అలాగే రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నాలు నిర్వహించడంతో పాటు రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలను సమర్పించింది. ఆ విషయాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రైతుల్లో తమ పూర్వ స్థానాన్ని సుస్థిరపరుచుకోవాలని భావిస్తూ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టింది. ఇతర అంశాలను కూడా ఆ పార్టీ పరిశీలిస్తూ నిత్యం ప్రజల్లో ఉండే విధంగా కార్యాచరణను సిద్ధ చేసుకుంటున్నది. ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తూ స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని ఓటు బ్యాంకు చెక్కుచెదరకుండా చూసుకోవాలని భావిస్తున్నట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. బీజేపీ పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాలకు కేంద్రం ద్వారా విడుదలైన నిధుల వివరాలను, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వివరాలను తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. ఇప్పు డు ఆ వివరాలను కరపత్రాలు, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నది. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించని విధంగా ప్రజల్లో లభించిన స్పందనను తగ్గకుండా చూసుకొని స్థానిక ఎన్నికల్లో లబ్ధిపొందాలని ఆ పార్టీ నాయకత్వం భావిస్తూ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి కసరత్తు ప్రారంభించిందని సమాచారం.

**పథకాలపై అధికార పార్టీ ప్రచారం**

బీఆర్ఎస్, బీజేపీ కార్యక్రమాలను పరిశీలిస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ తమ పథకాల అమలు ద్వారానే ప్రజలకు దగ్గరై విపక్షాలకు కౌంటర్ ఇవ్వాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. రెండు లక్షల రుణమాఫీని చేయడానికి ప్రత్యేక రైతు సంక్షేమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఒకేసారి రుణమాఫీ అమలు చేయాలని ఆ పార్టీ భావిస్తున్నది. ధాన్యం కొనుగోళ్లు, వానాకాలం పంట విధానంపై కేబినెట్‌లో చర్చించి చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం ద్వారా ప్రజల్లో శాశ్వతంగా తిష్టవేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించి విపక్షాలను మట్టికరిపించాలని ఆ పార్టీ భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యేలు ఉన్న చోట ఇప్పటికే స్థానిక ఎన్నికలకు కసరత్తు ప్రారంభించారని, ఇతర నియోజకవర్గాల్లో ఇంచార్జీలకు ప్రణాళికను వివరించి రంగంలోకి దింపుతారని చెబుతున్నారు.